# ఈనాడు
## తూర్పుగోదావరి





కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఎన్‌టీయూ ఇన్‌ఛార్జి వీసీ ఎస్.రామకృష్ణారావు

కాలుష్య నివారణ మండలి, ధరిత్రీ రక్షిత సమితి, జేఎన్టీయూకే ఆధ్వర్యంలో వర్సిటీ అలూమ్ని ఆడిటోరియంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జి ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు హాజరై మాట్లాడారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. వర్సిటీలో ప్లాస్టిక్‌ను నిర్మూలించే దిశగా చర్యలు చేపడతామన్నారు. అతిథులకు పూలతో కాకుండా మొక్కలను ఇచ్చి స్వాగతించాలని ఆదేశించారు. అనంతరం ట్రిపుల్‌ఈ విభాగం వద్ద మొక్కను నాటారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు సురేఖ, నరసారావుపేట జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ, డైరక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీఎస్ఎన్ రెడ్డి పర్యవేక్షణలో కచేరిపేటలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలైన చిన్నారులకు పుస్తకాలు


# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

## తూర్పుగోదావరి





16+4

బుధవారం 6 జూన్ 2018


### జేఎన్టీయూకే ఆవరణలో

జేఎన్టీయూకే, జూన్ 5: కాకినాడ జేఎన్టీయూలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించే దిశగా తగిన చర్యలు చేపట్టనున్నామని వర్సిటీ ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏపీ కాలుష్య నివారణ మండలి, ధరిత్రి రక్షిత సమితి, జేఎన్టీయూకే ఆధ్వర్యంలో అలూమ్ని ఆడిటోరియంలో మంగళవారం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు, గౌరవ అతిథులుగా రెక్టార్ పూర్ణానందం, యూసీఈఎన్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ, ధరిత్రీ రక్షితసమితి అధ్యక్షురాలు సురేఖ, రాజమహేంద్రవరం డీఎఫ్ఓ అనంతశంకర్ యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాదరాజు హాజరయ్యారు. కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచడంపై శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం వర్సిటీ ఆవరణలోని ఈఈఈ విభాగం ఎదురుగా ఉన్న డివైడర్ వద్ద వీసీ మొక్కలు నాటారు. కాలుష్య నివారణామండలి



జేఎన్టీయూకే ఆవరణలో మొక్కలు నాటుతున్న వీసీ

ఆధ్వర్యంలో విద్యార్థులు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు వర్సిటీ అధికారులు, కాలుష్య నివారణ మండలి అటవీశాఖాధికారులు ధరిత్రి, రక్షిత సమితి సభ్యులు, జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.